
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

'డబుల్' ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

» కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ, ఆర్‌అండ్‌బీ, మునిసిపల్, కార్పొరేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో రెండు పడకల గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. ఇప్పటి వరకు 851 ఇళ్లు పూర్తయ్యాయని, మిగతా ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎక్కడ ఏఏ పనులు పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పురోగతిలో న్నాయి? పూర్తి కావాల్సినవి ఇంకా ఎన్ని ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, మునిసిపల్, కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డీఏ శ్రీనివాస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఈఈ ఉమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రవణ్ పాల్గొన్నారు.

పరీక్షలకు సన్నద్ధం కావాలి

విద్యార్థులు గట్టి నమ్మకం, ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు హాజరయ్యేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులకు సూచించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి వసతి గృహ విద్యార్థినీ విద్యార్థులకు గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో ప్రేరణ, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు, మనోధైర్యాన్ని.. వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు సునీత మేరి, మాధవాచారి, వేణుగోపాల్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రేరేపకులు(మోటివేటర్స్) కె. రామచంద్రుడు, కె.మాధవి, మహేందర్, ఉదయ్‌కుమార్, గోపీనాథ్, రమేష్‌లు తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు అతి సమీపంలో ఉన్నందున సమయం వృథా చేయకుండా,

మిగతా 8వ పేజీలో...

పేదల బియ్యం పక్కదారి!

మూడుచింతలపల్లిలో జోరుగా రేషన్ దందా..
తెరవెనుక ఎస్వోటీ ఆఫీసర్!.. పట్టుకునేది గోరంత..వదిలేది కొండంత
పగలూరాత్రీ తేడాలేకుండా తరలింపు

8



ఉపాధి మిథ్యేనా?

ఉమ్మడి జిల్లాలో 2.36 లక్షల మంది కూలీల తొలగింపు

మూడేళ్లలో 26.47శాతం మంది ఔట్
నకిలీ జాబ్‌కార్డుదారులనే తొలగించామంటున్న కేంద్రం
క్షేత్రస్థాయి సమస్యలతో కొందరు కూలీలు గుడ్‌బై
కావాలనే తొలగిస్తున్నారని కార్మిక సంఘాల ఆరోపణ

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉపాధి కూలీల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోంది. కొత్తగా చేరే వారి కంటే.. తొలగించే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. కొందరు పనులపై ఆసక్తిచూపకపోవడం, పట్టణాలకు వలసలు పెరగడం, నకిలీ జాబ్‌కార్డుల ఏరివేత కారణంగా కూలీల సంఖ్య తగ్గుతోందని కేంద్రం చెబుతోంది. కానీ కఠిన నిబంధనలు, హాజరు శాతం సరిగా నమోదు కాకపోవడం, సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో కొందరు పనులు మానేస్తున్నారని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏదేమైనా మూడేళ్లలో ఉపాధి కూలీల సంఖ్య భారీగా తగ్గిపోవడంతో పథకం అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

కూలీలకు కనీసం వంద రోజుల పాటు ఉపాధి కల్పించేందుకు గతంలో కేంద్రం అమల్లోకి తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రోజు రోజుకూ నిర్వీర్యమవుతోంది. కారణాలేమైనప్పటికీ ఉపాధి పనులకు పెద్ద సంఖ్యలో కూలీలు దూరమవుతున్నారు. వివిధ కారణాలతో ప్రభుత్వం భారీగా కూలీలను తొలగిస్తోంది. 2022 నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో 2,36,815 మంది కూలీలను తొలగించింది. అంటే మొత్తం కూలీల సంఖ్యలో ఇది 26.47శాతం కావడం గమనార్హం. కేవలం మూడేళ్ల కాలంలో ఇంత పెద్ద సంఖ్యలో కూలీలను తొలగించడం ఇంతకు ముందెన్నడూ జరగలేదు. అయితే కూలీ పనులపై కొందరు ఆసక్తిచూపకపోవడంతో పాటు పట్టణాలకు వలసలు పెరగడం, నకిలీ జాబ్‌కార్డుల ఏరివేత కారణంగా ఉపాధి కూలీల సంఖ్య తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే కార్మిక సంఘాలు మాత్రం ఇందులో ఇది నిజం కాదని ప్రభుత్వం దశలవారీగా ఉపాధి పనులు తగ్గించేస్తుందని, సమయానికి కూలి డబ్బులు ఇవ్వడం లేదని, కఠిన నిబంధనలు పెట్టి కూలీలకు విషమ పరీక్షలు పెడుతోందని

మిగతా 7వ పేజీలో...



వర్గీకరణలో మాలలకు తీవ్ర అన్యాయం

» మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య

పరిగి,ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం మాలలకు తీరని అన్యాయం చేసిందని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటయ్య అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాలలకు అన్యాయం చేసినందుకే ఆ పార్టీని ఇంటికి పంపించి, కాంగ్రెస్‌ను తీసుకొస్తే, ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా వెన్నుపోటు పొడిచేలా వ్యవహరిస్తోందన్నారు. బీజేపీకి తలొగ్గి తమకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు అంశాలను పక్కన పెట్టారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సమాధి కడతామన్నారు.

10న నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా

వికారాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ (ఐటీఐ)-వికారాబాద్‌లో ఫిబ్రవరి 10న(సోమవారం) ఉదయం 10 గంటలకు ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.నరేంద్రబాబు ప్రకటనలో తెలిపారు. మేళాలో వివిధ రకాల కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. పదో తరగతి మార్క్స్‌మెమో, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్‌తో పాటు బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాలని, వివరాలకు 9177472488 ను సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి నిజాంపేట్ మేడిపల్లి దర్గా ఉర్సు

పూడూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మేడిపల్లి దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి(శుక్రవారం) నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం(నేడు) గంధం ఎక్కించుట, 8న దీపం వెలిగించుట, 9న ఖవ్వాలి కందుర్గ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు.

అల్బెండజోల్ పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

» అదనపు కలెక్టర్ సుధీర్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 2,34,622 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఎంహెచ్‌వో వెంకటరవణతో కలిసి ఫిబ్రవరి 10న నులిపురుగుల నివారణ దినాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఎహెచ్‌వో మాట్లాడుత నులి పురుగుల ప్రభావం పిల్లల ఆరోగ్యంపై దుష్పరిణామాలను కలిగించే అవకాశముందని, మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఎదురవుతాయని వివరించారు. అల్బెండజోల్ మాత్రల వినియోగం వల్ల ఇలాంటి సమస్యలను నివారించడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): రెడ్డి కులంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో రెడ్డి సంఘం నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఒక కులాన్ని టార్గెట్ చేసి.. తమ మనోభావాలను దెబ్బతీసిన తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో కట్ట జనార్ధన్‌రెడ్డి, సింగిరెడ్డి రామిరెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొన్ని పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకం
జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల విలీనంపై ఊహాగానాలు
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 34 సర్పంచ్,
19 ఎంపీటీసీ, 3 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
62 గ్రామాలకు గాను.. మున్సిపాలిటీల్లో 28 విలీనం

'స్థానిక' సమరానికి సన్నద్ధం

ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఓ వైపు సందిగ్ధత నెలకొనగా మరోవైపు అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 62 గ్రామాలకు గాను 28 గ్రామాలు సమీప మున్సిపాలిటీల్లో విలీనమయ్యాయి. దీంతో మిగిలిన 34 గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తారా? లేక వాటిని కూడా మున్సిపాలిటీల్లో విలీనం చేస్తారా? అనే సందేహం నెలకొంది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం ప్రారంభమైనప్పటికీ జిల్లాలో మాత్రం ఎటువంటి సందడి లేదు. ఆశావహులు కూడా సందిగ్ధతతో ఎటువంటి హడావుడి చేయడం లేదు. జిల్లా యంత్రాంగం మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమౌతోంది. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఓటరు జాబితా ప్రదర్శన, అధికారులకు శిక్షణ వంటి కార్యక్రమాలను పూర్తిచేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనుందనే ప్రచారంతో అధికారులు కూడా అందుకు

మిగతా 8వ పేజీలో...

మున్సిపాలిటీల ఏర్పాటుకు నివేదిక

జిల్లాలో 34 గ్రామాలను సైతం జిల్లా అధికారులు మున్సిపాలిటీల్లో విలీనం చేయాలని నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. 3 మండలాల్లోని గ్రామాలను 3 మున్సిపాలిటీలుగా ఏర్పాటుచేయాలని అధికారులు నివేదిక సమర్పించారు. 34 గ్రామాలతో జిల్లా పంచాయతీ వ్యవస్థను నడిపేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని అధికారులు ప్రభుత్వానికి పంపిన నివేదికలో పేర్కొన్నారు. ఓవైపు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ఏర్పాట్లు చేస్తూనే మరోవైపు ప్రభుత్వ నిర్ణయం కోసం అధికారులు వేచిచూస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలి

అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం రబీ 2024-24 ధాన్యం సేకరణ కార్యచరణ ప్రణాళిక, 2023-24 సీఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, మిల్లర్ల అసోసియేషన్ బ్యాంక్ గ్యారంటీ పత్రాల సమర్పణ తదితర అంశాలపై పౌర సరఫరాల ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ ఉన్నతాధికారులతో కలిసి పౌర సరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు సలహాలు చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్‌లో 2,25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు అంచనా ఉందని.. లక్ష టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. 2023-24 ఖరీఫ్ సీఎంఆర్ వందశాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు గోదాంలలో ధాన్యం నిల్వలను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం దుర్వినియోగం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణితో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో బయోమెట్రిక్



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ డివైజ్

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఎట్టకేలకు బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చింది. మేడ్చల్ -మల్కాజిగిరి కలెక్టరేట్‌ను తూంకుంట మున్సిపల్ అంతాయపల్లిలో జీప్లస్ టూ అంతస్తులో 86 గదుల్లో ఏర్పాటు చేశారు. కలెక్టర్‌తో పాటు ఇద్దరు అదనపు కలెక్టర్‌లు, డీఎంహెచ్‌వో, డీఆర్వో, డీఆర్డీవో, డీపీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు దాదాపు 400 మంది విధులు నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆరు నెలల క్రితమే కలెక్టర్ గౌతమ్ ఆదేశాలతో కలెక్టరేట్ ఏవో చర్యలు చేపట్టారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగుల హాజరు శాతాన్ని మెరుగు పర్చడంతో పాటు విధుల నిర్వహణ సక్రమంగా సాగుతుందనేది అధికారుల ఆలోచన. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రతీరోజు ఉదయం 10.30 గంటలకు కార్యాలయానికి చేరుకుని సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. మధ్యలో అధికారులు ఫీల్డ్‌కు వెళ్లాల్సి వస్తే కార్యాలయం నుంచి వెళ్లే సమయం, వచ్చే సమయం కూడా బయోమెట్రిక్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కలెక్టరేట్‌లో నాలుగు చోట్ల బయోమెట్రిక్ మెషీన్లను ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. ఈమేరకు కలెక్టరేట్‌లో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగుల వివరాలను బయోమెట్రిక్ యంత్రాల్లో నమోదు చేశారు. అధికారులు అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కలెక్టరేట్‌లో మాత్రం బయోమెట్రిక్ విధానం ప్రారంభానికి ఆరు నెలలుగా అధికారులు ప్రయత్నిస్తున్నా, సాంకేతిక కారణాలతో ఆలస్యమవుతూ వచ్చింది. ఎట్టకేలకు బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో రెండు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు.

కరాటే పోటీల్లో గురుకుల విద్యార్థుల సత్తా

» 29 గోల్డ్, 12 సిల్వర్, 13 బ్రాంజ్ మెడల్స్‌కైవసం

తాండూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో తాండూరు టీజీజేడబ్ల్యూయూ ఆర్జేసీ బాలికల గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. 6వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో చాంపియన్ షిప్-2025 పోటీల్లో పాల్గొన్నారు. 29 గోల్డ్, 12 సిల్వర్, 13 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. జిల్లాలోనే అత్యధికంగా మెడల్స్ సాధించిన గురుకుల విద్యార్థులను స్పీకర్ ప్రసాద్‌కుమార్ అభినందించారు. ఎస్సై విఠల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటమ్మ, పీడీ మధుర వేణి, సీనియర్ మాస్టర్ బీవీ సాయికుమార్‌లు గురువారం తాండూరులో విద్యార్థులను అభినందించారు.


ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బంది

వేతనాలు చెల్లించాలి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రి సిబ్బంది గంటపాటు విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు కల్లూరి జయచంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, ఇదేమని అడిగితే ప్రభుత్వమే చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు చెబుతున్నట్లు తెలిపారు. ఒక్కో కార్మికుడికి రూ.15వేల 600 చెల్లిస్తున్నారని.. కాంట్రాక్టరు మాత్రం కార్మికులకు రూ.10,500 మాత్రమే చెల్లిస్తున్నాడని చెప్పారు. కాంట్రాక్టర్లు చెల్లించే ఈఎస్ఐ, పీఎఫ్‌ను సైతం సిబ్బందికి వచ్చే వేతనాల్లోంచే చెల్లిస్తున్నట్లు గుర్తుచేశారు. ఇంతమాత్రానికి కాంట్రాక్టర్లకు ఒక్కో సిబ్బందిపై రూ.5,100 అదనంగా చెల్లించడం ఏంటని ఆరోపించారు.

ఢిల్లీలో టీడీపీ నేత లోకేష్‌ను కలిసిన లాల్‌కృష్ణ

పరిగి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను గురువారం దేశరాజధాని ఢిల్లీలో పరిగి ప్రాంత నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.లాల్‌కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. పార్టీ, ప్రభుత్వ పరంగా బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని లోకేష్‌తో నాయకులు కోరారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై జాతీయ స్థాయిలో ఉద్యమం చేస్తామని, అందుకు టీడీపీ మద్దతు ఇవ్వాలని కోరినట్లు లాల్‌కృష్ణ తెలిపారు.


ఏపీ విద్యాశాఖ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎం.లాల్‌కృష్ణప్రసాద్, కృష్ణయ్య

చేవెళ్ల అభివృద్ధికి రూ.10.40కోట్ల నిధులు

● ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.10.40కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గురువారం చేవెళ్లలోని క్యాంప్ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. మొత్తం 196పనులకు ఈ నిధులు వచ్చాయన్నారు. చేవెళ్ల మండలంలో 39పనులు, శంకర్‌పల్లిలో 45, షాబాద్‌లో 39, నవాబ్‌పేట్‌లో 24, మొయినాబాద్ మండలంలో 49చొప్పున పనులకు ఈ నిధులను వెచ్చిస్తామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మాస్తామన్నారు. అలాగే చేవెళ్ల, మొయినాబాద్ మండలాల్లోని 24మందికి సీఎం సహాయ నిధి రూ.11.60 లక్షల చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల ఏఎంసీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మన్ బి.రాములు, మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, జనార్దన్, నరేందర్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, బండారు ఆగిరెడ్డి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కె.యాదయ్య

ఎల్పీజీ పైప్‌లైన్‌ను కాపాడుకోవడం సామాజిక బాధ్యత

మహేశ్వరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎల్పీజీ పైప్‌లైన్‌ను సురక్షితంగా ఉంచుకునేందుకు అధికారులతో పాటు పైప్‌లైన్ ఉన్న భూముల రైతులు, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ బాధ్యతగా మెలగాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ఎల్‌పీజీ(లిక్విడ్ పెట్రోలియం గ్యాస్) వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని 650 కిలోమీటర్ల పొడవు కర్ణాటకలోని హసన్ నుంచి అనంతపురం, కర్నూల్, వనపర్తి, తిమ్మాపూర్ మీదుగా చర్లపల్లి వరకు హెచ్‌పీసీఎల్ జాతీయ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎల్‌పీజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసిందన్నారు. లైన్ రక్షణ, భద్రతపై గురువారం మహేశ్వరం మండలం అమీర్‌పేటలో 'పైప్‌లైన్ భద్రత భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. గ్యాస్ పైప్‌లైన్‌పై మట్టి తొలగింపు, బోర్ల డ్రిల్లింగ్, మొక్కలు నాటడం, భవనాలు నిర్మించడం వంటివి చేయొద్దన్నారు. పైప్‌లైన్ పర్యవేక్షకులకు ప్రజలు, రైతులు సహకరించాన్నారు. ముఖ్యంగా పైప్‌లైన్ ఉన్న ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే సబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఎల్పీజీ పైప్‌లైన్‌కు ఎవరైనా, ఎలాంటి నష్టం కలిగించాలని చూసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూ మిలోంచి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ తరలిస్తూ హైదరాబాద్ నగర ప్రజల అవసరాలకు సరఫరా చేస్తారని, అలాగే జాతీయ రహదారులపై గ్యాస్ ట్యాపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ డిప్యూటీ కలెక్టర్ రాములు, మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఉదయ్‌కృష్ణ, వైదేహి, ప్రతిమ, శ్రీకాంత్‌రెడ్డి, పుల్లయ్య, జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.


అమీర్‌పేటలో అధికారులతో కలిసి ఎల్పీజీ పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

ఇళ్ల స్థలాలకిచ్చిన సర్టిఫికెట్లను సమగ్రంగా పరిశీలిస్తాం : ఆర్డీవో


ఇళ్ల పట్టాలు పొందిన మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో

కందుకూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):కందుకూరు రెవెన్యూ పరిధిలో ఇళ్లులేని పేదలకు పదేండ్ల కింద ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాసర్టిఫికెట్లను సమగ్రంగా పరిశీలించి వారికి ఇంటి స్థలం కేటాయించేలా చూస్తామని ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కందుకూరు పరిధి సర్వే నంబరు 788, 107లలో గతంలో పట్టాలిచ్చిన జాగాలో పొజిషన్లు చూపాలంటూ పేదలు ధర్నా చేశారు. ఆఫీసు వద్ద వంటావార్పు నిర్వహించారు. పట్టాలిచ్చిన స్థలాన్ని పరిశీలించాలంటు నినాదాలు చేశారు. దీంతో తహసీల్దార్ కె.గోపాల్, ఆర్డీవో 788 సర్వే నంబర్ భూమి వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో పేదలు, నాయకులతో మాట్లాడారు. ఇక్కడ గుట్టలు, రాళ్లు ఉన్నాయని, ఇళ్లు కట్టుకోవడానికి అనుకూలంగా లేదని వారికి వివరించారు. ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, రాళ్లను తొలగింపజేసేలా నివేదికిస్తానని చెప్పారు. అధికారులతో సీపీఎం నాయకులు బాల్‌రాజ్, బి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. 16ఏళ్ల క్రితం నిరుపేదలకు సర్టిఫికెట్లు ఇచ్చారని, వారికి పొజిషన్ చూపాలని ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలిచ్చామని తెలిపారు. తామే ఇక్కడ సర్వే చేయిస్తామని అధికారులు స్థలం చూపాలని ఆర్డీవోను కోరారు. దీంతో అధికారి కల్పించుకొని మీరు సర్వే చేయించడం ఏమిటని ప్రశ్నించారు. త్వరలో తామే సర్వే చేయిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. 107 సర్వే నంబరులో స్థలాన్ని శుక్రవారం పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో నా యకులు శ్రీశైలం, సిద్ధు, అంజయ్య. చరణ్, పట్టాపొందిన చంచల, అరుణ, ఇందిర, జంగమ్మ, ప్రమీల, రాణి, అలివేలు, శోభ, స్వప్న, రామలక్ష్మి పాల్గొన్నారు.


సీజీఆర్ సంస్థకు భారత్ గౌరవ్ పురస్కారం

కడ్తాల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ సంస్థకు 'భారత్ గౌరవ్ పురస్కార్ లభించింది. భారత్ వికాస్ సంఘం యేటా వివిధ రంగాల్లో సేవలం దిస్తున్న వారికి భారతీయ సంస్కృతి ఉత్సవ్ అవార్డులు ప్రదానం చేస్తుంది. కడ్తాల మండలం అన్మాస్‌పల్లికి చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ సంస్థ చైర్మన్ లీలాలక్ష్మారెడ్డి పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపునకు విరివిగా మొక్కల పెంపకాన్ని చేపడుతున్నందున 2024-25కు గాను అవార్డును ప్రకటించారు. కర్ణాటకలోని కలబురిగి జిల్లా సేడంలో గురువారం నిర్వహించిన వికాస్ సంఘం భారతీయ సంస్కృతి ఉత్సవ్-7లో లీలాలక్ష్మారెడ్డికి పద్మశ్రీ అవార్డీ మంజమ్మ జోగాతి 'భారత్ గౌరవ్ పురస్కార్'ను అందజేశారు. ప్రకృతి పరిరక్షణకు లీలాలక్ష్మారెడ్డి చేస్తున్న కృషిని సంఘం అధ్యక్షుడు కేఎస్.గోవిందాచార్య, బసవరాజ్ పాటిల్, తదితరులు అభినందించారు. అవార్డు రావడం ద్వారా మరింత బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా లీలాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు.


లీలాలక్ష్మారెడ్డికి అవార్డు అందజేస్తున్న మంజమ్మ

పరిమళించిన మతసామరస్యం

● శివ స్వాములకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసిన ముస్లింలు


శివస్వాములకు అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్న ముస్లింలు

కేశంపేట, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేముల్‌నర్వలో మతసామరస్యం పరిమళించింది. శివమాలధారులకు ఆదే గ్రామానికి చెందిన ముస్లింలు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. గురుస్వాములు బంటారం రాజుగౌడ్, శీనయ్యల నేతృత్వంలో భక్తులు శివమాలను ధరించారు. వీరు 42రోజుల పాటు దీక్ష చేస్తారు. మధ్యాహ్నం పూట మాత్రమే భోజనం చేసి దీక్షను కొనసాగిస్తారు. గురువారం శివస్వాములకు మహ్మద్ సల్వార్, అఫీజ్, జహంగీర్ బాబ, ఇమ్రాన్ మధ్యాహ్న భోజనాన్ని తయారు చేయించి వడ్డించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మనోహర్‌గౌడ్, శ్రీకాంత్, ఆనందరెడ్డి, గణేష్, స్వాములు మహేష్, బిక్షపతి, అశోక్, బాల్‌రాజ్, రాఘవేందర్, శీను, శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


దర్గా వద్ద పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం

ఆమనగల్లు , ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో ఉన్న దావలి పాషా దర్గా వద్ద గురువారం గంధోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం నివాసం నుంచి గంధోత్సవ ర్యాలీ ప్రారంభమై పురవీధుల గుండా దర్గాకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ వేడుకలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సింగిని శ్రీనివాస్, నర్సింహ, చారి, దినేశ్, సాయి, మహేశ్, జంగయ్య, నాగేశ్, శ్రీకాంత్, మైనార్టీ నాయకులు దావుల్ పాషా, షకిల్, షరీఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల అరెస్టు అక్రమం

» బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్



ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న వీఆర్ఏ వారసుల సంఘం నేతలు

వికారాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక 420 అని, ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటిని కలిసేందుకు వచ్చిన వీఆర్ఏలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వారికి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండొద్దని వీఆర్ఏలను ప్రభుత్వం విలీనం చేసిందన్నారు. 3,797 మంది వీఆర్ఏ వారసులు ఇంకా ఉన్నారన్నారు. 14 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇంకా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 81, 885 జీవోలు అడిగేందుకు వెళ్తే అరెస్టులు చేస్తారా? అంటూ మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్, శ్రీకాంత్, సంగమేశ్వర్, జనార్దన్, శ్రీనివాస్, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న యాదయ్య

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతది అని, ఈ విషయాన్ని గుర్తిస్తే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించినవారమవుతామని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ (ఈపీవో) రాష్ట్ర కార్యదర్శి ఓ.యాదయ్య అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాలలో ఫ్యాకల్టీ ఆఫ్ లైఫ్ సైన్సెస్, ఎన్ఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో మానవ చర్యల ప్రభావం-పర్యావరణ సమతుల్యానికి సవాళ్లు అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాధిక అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని కలుషితం కాకుండా పరిశ్రమల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. గాలి, నీరు, భూమి కలుషితం కాకుండా ఏం చేయాలనేది తెలుసుకుని ఆచరణలో పెట్టాలన్నారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు డా.రచన, సమన్వయకర్త డా.సురేష్, నరేందర్‌రెడ్డి, డా.రమేష్, డా.రాకేష్ భవాని తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు ఫిర్యాదు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్లు విక్రయిస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు వేణుకుమార్ కోరారు. మేడ్చల్ మాల్కాజిగిరి కలెక్టర్‌కు, కీసర ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి రెవెన్యూ పరిధిలోని ఎంఎస్ఆర్ కాలనీ వద్ద గల సర్వేనంబర్లు 56, 58లలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండానే పేపర్లపై లేఅవుట్‌ను రూపొందించి పేదలను మోసం చేస్తున్నారని తెలిపారు. కోలా మహేష్, సదానందం తనకు ప్లాట్‌నంబర్లు 25, 26 గ్రామపంచాయతీ అనుమతి ఉన్న లేఅవుట్ అని నమ్మించి తన నుంచి రూ. మూడు లక్షలు తీసుకున్నారని వాపోయాడు. రెవెన్యూ అధికారులను విచారిస్తే ఇది ప్రభుత్వ స్థలమని అందులో క్రయ విక్రయాలు చెల్లవని చెప్పినట్లు తెలిపారు. వారిద్దరిని తిరిగి డబ్బులు చెల్లించాలని నిలదీస్తే మూడేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇరువురిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

మార్కెట్ అభివృద్ధికి రూ.2.30 కోట్లు

వికారాబాద్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రూ.2.30 కోట్లు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎండీ. ఫసియొద్దీన్ తెలిపారు. మార్కెట్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. శాసన స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ చొరవతో మార్కెట్‌లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఇకపై మార్కెట్ వారానికి ఐదు రోజులు పని చేస్తుందని వివరించారు. ఇప్పటి వరకు వారంలో సోమ, గురువారాలలో మాత్రమే మార్కెట్‌లో బీట్లు జరిగేవన్నారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి రవి, మార్కెట్ సూపర్‌వైజర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలంలో బోర్డు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ, కొర్రెముల రెవెన్యూ పరిధి సర్వేనెంబర్లు 747, 750లోని లక్ష్మీనగర్ కాలనీ పార్కుస్థలంలో హైడ్రా అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో కొందరి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోడ్లు, పార్కులు, చెరువులు, కుంటలు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు.


పార్కుస్థలంలో బోర్డు ఏర్పాటు చేసిన హైడ్రా అధికారులు

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

» శాస్త్ర పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్
» నీరజ్ మృతిపై విద్యార్థి సంఘాల ఆందోళన
» నేతల అరెస్టు, పోలీస్ స్టేషన్‌కు తరలింపు


ఆందోళనకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల జీవితాలతో శాస్త్ర పాఠశాల యాజమాన్యం చెలగాటం ఆడుతోందని విమర్శించారు. విద్యార్థి నీరజ్ ఆత్మహత్యను నిరసిస్తూ గురువారం పట్టణంలోని ఆపాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గేటు దూకి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు, ఆందోళన కారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతసేపు ఉద్రిక్తత నడుమ తోపులాట జరిగింది. అనంతరం పలువురు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ శాస్త్ర పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంపైనా కేసు నమోదు చేయాలన్నారు. అలాగే ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ జిల్లా కన్వీనర్ సూర్య ప్రకాశ్ ఆధ్వర్యంలోనూ ఈ ప్రాంతంలో ఆందోళన చేపట్టారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

నీరజ్ కళ్లు దానం

షాద్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నీరజ్ కళ్లను కుటుంబసభ్యులు ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు దానం చేశారు. గురువారం బాలుడి మృతదేహానికి ఉస్మానియాలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వారికి, బంధువులకు అప్పగించారు. అయితే షాద్‌నగర్‌లో అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుడి తండ్రి కోరమోని హరిభూషణ్ బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు కాగా ఆయన్ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, పలు పార్టీల నేతలు తదితరులు పరామర్శించారు.

పీఆర్‌టీయూ అభివృద్ధికి కృషి

షాబాద్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ అభివృద్ధికి కృషి చేస్తామని ఆసంఘం మండల అధ్యక్షుడు డేవిడ్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ యూనియన్ డైరీ, క్యాలెండర్లను సంఘం సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు సుశీల, నర్సింహులు, సింహాద్రి నాయుడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌదరిగూడ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్.. తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, రెవెన్యూ సిబ్బంది వెంకటేష్, రామస్వామి, జంగయ్య, ప్రవీణ్‌కుమార్, రాజు, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు



కప్పు అందజేస్తున్న గోదాదేవిసత్యం, పాపిశెట్టి రాము

ఆమనగల్లు , ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు గురువారం అట్టహాసంగా ముగిశాయి. మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు 4వ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. రాష్ట్రం నలుమూలల నుంచి 70 టీంలు పాల్గొన్నాయి. కాగా, ముగింపు వేడుకలకు గోదాదేవి సత్యం, ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము, ప్రిన్సిపాల్ మహమూద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

- పురుషుల విభాగంలో.. మొదటి బహుమతి ఆకుతోటపల్లి టీంకు రూ. 20,116, రెండో బహుమతి జడ్చర్ల టీంకు రూ. 10,116, మూడో బహుమతి చంద్రన టీంకు రూ.5,116.
- మహిళా విభాగంలో.. మొదటి బహుమతి సాట్స్ అకాడమీకి రూ.20,116, రెండో బహుమతి కోటి ఉమెన్స్ కళాశాల టీంకు రూ. 10,166, మూడో బహుమతి కరీంనగర్ టీం కు రూ. 5116, నాల్గో బహుమతి సత్యం టీం కు రూ. 5116 లు నగదుతో పాటు షీల్డ్‌లను గోదాదేవి సత్యం అందజేశారు. పీఈటీలు మహమూద్, ప్రసాద్, మల్లేశ్, సురేశ్, స్థానిక నాయకులు యాదయ్య గౌడ్, వెంకటయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

వారంలోపు ప్రభుత్వ భూమి వివరాలివ్వండి

» లేనిపక్షంలో కోర్టును ఆశ్రయిస్తా
» మాజీ ఎమ్మెల్యే నర్సింహులు



షాద్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్‌నగర్ గ్రామ శివారులో గల సర్వే నంబరు 171లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం షాద్‌నగర్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సర్వే నంబరు 171లో 5 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అందులో కొంత స్థలంలో ప్రభుత్వం గోడౌన్లను నిర్మించి, మరికొంత భూమిని రామలింగేశ్వర గొర్రెల పెంపక కేంద్రానికి కేటాయించిందని పేర్కొన్నారు. మిగిలిన భూమిలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అలాగే జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పై సర్వే నంబరు వద్ద వంకరగా ఉన్న రోడ్డు సరిచేసేందుకు స్థలం పోనూ ఇంకా మిగిలే ఉందని తెలిపారు. ప్రస్తుతం పై సర్వే నంబరులో ఉన్న భూమితో పాటు మిగిలిన పాత జాతీయ రహదారి స్థలం సైతం ఆక్రమణలకు గురవుతున్న విషయాన్ని అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అలాగే ఇళ్ల నిర్మాణాల కోసం ఎవరెవరికి ఎంత స్థలం, ఏ అర్హతతో కేటాయించారో చెప్పాలని 2024 మార్చి 22న తహసీల్దార్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా నేటి వరకు వివరాలివ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. అక్రమణలపై రెవెన్యూ, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బీ అధికారులు స్పందించకపోవడంతో ఇష్టారాజ్యంగా ఆక్రమణలు జరుగుతున్నాయని తెలిపారు. వారం రోజుల్లో రెవెన్యూ శాఖ నుంచి సరైన వివరాలివ్వకపోతే కోర్టు ఆశ్రయిస్తానని, ప్రభుత్వ స్థల పరిరక్షణ కోసం పోరాటం చేస్తానని నర్సింహులు హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత తప్పనిసరి


తాటిపర్తి ప్రజలతో మాట్లాడుతున్న ఏసీపీ రాజు

యాచారం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్‌కు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటిపర్తి గ్రామస్థులతో కలిసి ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు కాల్ చేసి ఓటీపీ అడిగితే కాల్ డిస్‌కనెక్టు చేసి వెంటనే సమీపంలోని పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్ ఆడరాదని యువతకు సూచించారు. ఉన్నత చదువులు చదివి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. ఆన్‌లైన్ గేమ్ ఆడి ఎంతోమంది యువకులు తనువు చాలించారనే విషయం గమనించాలన్నారు. ప్రతీసోమవారం ఇబ్రహీంపట్నం రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాదర్బార్‌లో అధికారులకు ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్సై తేజంరెడ్డి ఉన్నారు. కాగా సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్ లేని వాహనాదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

బీసీ కులగణన సర్వే ఓ బూటకం

తాండూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే నివేదిక పూర్తిగా బూటకమని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2014లో సమగ్ర కుటుంబసర్వేలో 51 శాతంగా ఉన్న బీసీల సంఖ్య ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన సర్వే నివేదికలో 46 శాతానికి కుదించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓసీల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీల సంఖ్యను గణనీయంగా తగ్గించడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కాపాడే కుట్ర చేస్తూ బీసీలను దగా చేస్తున్నారని మండిపడ్డారు. రీసర్వే చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసి చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆపదలో 100కు డయల్ చేయండి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారు ఎవరైనా సరే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని రాచకొండ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) ఎస్ఐ వెంకట్ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల అక్రమ రవాణా, బాలకార్మికులు, బలవంతంగా వ్యభిచార గృహాలకు అమ్మేయడం, ప్రయాణంలో మహిళల భద్రతపై రాచకొండ యూనిట్ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ


అంగన్‌వాడీలో ఏసీడీపీవో శ్రీలక్ష్మి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 6, (ఆంధ్రజ్యోతి) : తాండూరు మండలం ఓగీపూర్, చంద్రవంచ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను తాండూరు ఏసీడీపీవో శ్రీలక్ష్మి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఓగీపూర్ అంగన్‌వాడీలో చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అంగన్‌వాడీలను సమయానుకూలంగా కొనసాగించాలని టీచర్లను ఆదేశించారు. చంద్రవంచ అంగన్‌వాడీలో 18 మంది చిన్నారులు ఉన్నారని, ప్రస్తుతం కేంద్రాల్లో పౌష్టికాహారం అందుబాటులో ఉంచామని తెలిపారు.

అక్రమ హోర్డింగులను తొలగించాలి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగులను తొలగించాలని మాజీ కౌన్సిలర్ బేతాల నర్సింగరావు కోరారు. గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్‌లోని ప్రధాన రహదారితోపాటు పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త ముల్లి జంగయ్య యాదవ్, అప్పటి మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ, మేనేజర్ ఇష్టానుసారంగా హోర్డింగులు ఏర్పాటు చేయించారన్నారు. మార్చి 2024 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిషేధం అమలులో ఉన్నా గానీ అనుమతులు లేకుండా పలుచోట్ల ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. అధికారులు స్పందించి నిబంధనలను అతిక్రమించి ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని పేర్కొన్నారు.

సాగుపై అవగాహన అవసరం


వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త లక్ష్మణ్

ధారూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పంటల సాగు పై రైతులకు అవగాహన అవసరమని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. మండలంలోని నాగారం, దోర్నాల్ గ్రామాల్లో సాగు చేసిన వరి, మొక్కజొన్న పొలాలను వ్యవసాయ కళాశాల విద్యార్థులతో కలిసి ఆయన క్షేత్ర ప్రదర్శన చేశారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వరి పంటలో మొగిపురుగు, మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులను వివరించారు.

నిధుల కేటాయింపు హర్షణీయం


పనులను ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ యాదవరెడ్డి

దోమ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షణీయమని పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అంతిరెడ్డి అన్నారు. మండలంలోని బొంపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.9లక్షలతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, సురేశ్, జాఫర్, బాల్‌రాజ్, రాము, రమేశ్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సీ పార్లమెంట్ ఇన్‌చార్జి సోమారపు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్‌పటేల్, నర్సింహ, సామేల్, మోసిన్, అభి, శ్యామ్‌సంగ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలు కూల్చుతున్న అధికారులు

కీసర రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం టీపీవో శ్రీదేవి మున్సిపల్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలను ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిర్మాణదారులు బీపాస్, హెచ్ఎండీఏ ద్వారా అనుమతులు పొంది కట్టడాలు చేపట్టాలని సూచించారు.

ఉపాధి మిథ్యేనా?

(ఐదో పేజీ తరువాయి)

కొందరు పనులు చేయలేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో 2022 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 1.55 కోట్ల మంది కూలీలను తొలగించినట్లు ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయక మంత్రి కమలేష్ పాశ్వాన్ లోక్‌సభలో వెల్లడించారు. నకిలీ పత్రాలతో తప్పుడు జాబ్‌కార్డులు పొందిన వారు, వలస వెళ్లినవారిని తొలగించామని చెప్పారు. అలాగే అనేక గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా వర్గీకరించడం వల్ల ఆ ప్రాంతాలను ఉపాధి పథకం నుంచి మినహాయించడం వల్ల కూలీలు తగ్గినట్లు ప్రభుత్వం చెబుతోంది. అలాగే ఏడాదిలో ఒక్క రోజు కూడా పనిచేయని వారి జాబ్ కార్డులు కూడా రద్దుచేస్తుంటారు. అయితే వీరి స్థానంలో కొత్తవారు కూడా వస్తుంటారు. కానీ గడిచిన కొన్నేళ్లుగా ప్రతి ఏటా కొత్తగా జాబ్‌కార్డులు పొందే వారి సంఖ్య కూడా క్రమేపీ తగ్గుతోంది. కారణాలేమైనప్పటికీ ఉమ్మడి జిల్లాలో గడిచిన 2022 నుంచి ఇప్పటి వరకు 74,775 జాబ్‌కార్డులు రద్దుచేశారు. తద్వారా ఉమ్మడి జిల్లాలో 2,36,815 మంది కూలీలను తొలగించారు. ఉమ్మడిజిల్లాలో మొత్తం 8,95,144 ఉపాధి కూలీలు ఉండగా.. ఇందులో 26.45శాతం మందిని ఆయా కారణాలతో తొలగించేశారు. ఇందులో అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో 1,35,586 మంది కూలీలను తొలగించారు. రంగారెడ్డి జిల్లాలో 96,428 మంది , మేడ్చల్ జిల్లాలో 4,802 మంది కూలీలను తొలగించారు. జాబ్ కార్డుల ప్రకారం చూస్తే రంగారెడ్డిజిల్లాలో అత్యధికంగా 40,457 జాబ్‌కార్డులు తొలగించడం గమనార్హం.

అనేక సమస్యలు

జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు భారీగా తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. నకిలీలు ఏరివేతతో పాటు వలసల పేర్లు తొలగించడం, పట్టణీకరణ కారణమని ప్రభుత్వం చెబుతోంది. ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా మారినమాట వాస్తవమే అయినప్పటికీ ఇదంతా 2022 కంటే ముందే ఏర్పాటయ్యాయి. 2022 తరువాత పెద్దగా పట్టణ ప్రాంతాలు ఏర్పాటు కాలేదు. కూలీలు క్షేత్రస్థాయిలో సరికొత్త సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రతీ వారం కూలీలకు డబ్బు చెల్లించాల్సి ఉండగా, సకాలంలో అవి అందడంలేదు. కనీసం రెండు నుంచి మూడు వారాలు ఆలస్యంగా డబ్బులు వస్తున్నాయి. దీనికి తోడు ఉపాధి హామీ పథకంలో అవతవకలు నివారించేందుకు ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తెచ్చిన హాజరువిధానం సరికొత్త సమస్యలు సృష్టిస్తోంది. సర్వర్ సమస్యల కారణంగా కూలీల హాజరు నమోదు సక్రమంగా జరగడం లేదు. దీంతో ఉపాధి కూలీలకు చేసిన పనికి డబ్బులు వస్తాయో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు ఇటీవల అమల్లోకి తెచ్చిన ఎన్ఎంఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్) విధానం ప్రకారం కూలీల హాజరుతో పాటు పనిచేసిన చోట ఫొటోలను రెండు పూటలా తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సదుద్దేశంతో ఈ విధానం అమల్లోకి తెచ్చినప్పటికీ సిగ్నల్స్ లేకపోవడం, సర్వర్ సమస్యల కారణంగా ఈ పని సక్రమంగా జరగడం లేదు. కొత్త విధానంలో రెండు పూటల హాజరు శాతం నమోదు చేయాల్సి ఉండగా ఒక్కో పూట సర్వర్ కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక పూట హాజరు పడితే మరో పూట పడడం లేదు. సిగ్నల్స్ ఎప్పుడు ఉంటాయో తెలియదు. సిగ్నల్స్ ఉన్నా సర్వర్ పనిచేయడం లేదు. గతంలో ఒక్క ఐడీ కింద 20 మంది కూలీలు దాటితే కూలీల బృందం ఫొటో తీసుకుంటే సరిపోయేది. కానీ ఇపుడు ప్రతీ ఒక్క ఐడీకి ఒక ఫొటో తీసుకోవాల్సి వస్తుంది. ఇలాంటి సమస్యలతో కూలీలు అవస్థలు పడుతున్నారు.

2022 నుంచి ఇప్పటి వరకు కూలీలు, జాబ్‌కార్డుల వివరాలు

జిల్లా	జాబ్‌కార్డులు జారీ	తొలగించిన కార్డులు	మొత్తం కూలీలు	తొలగించిన కూలీలు
రంగారెడ్డి	1,99,681	40,457	3,58,290	96,427
వికారాబాద్	2,17,619	30,692	5,12,762	1,35,586
మేడ్చల్	21,445	3,626	24,092	4,802

- మూడుచింతలపల్లిలో జోరుగా రేషన్‌దందా
- తెరవెనుక ఎస్‌వోటీ అధికారి?
- పట్టుకునేది గోరంత.. వదిలేది కొండంత
- పగలూరాత్రి తేడా లేకుండా తరలింపు

పేదల బియ్యం పక్కదారి!



బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం

మూడుచింతలపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసి పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. పగలూ రాత్రి తేడా లేకుండా ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు సైతం అక్రమార్కులతో చేతులు కలిపి తెరవెనుక రేషన్‌దందాకు సహకరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విచిత్రం ఏమిటంటే రక్షణ కల్పిస్తూ విధులు నిర్వహించాల్సిన స్థానికంగా ఓ ఎస్‌వోటీ పోలీస్ అధికారి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఉచిత బియ్యాన్ని రూ.60వరకూ విక్రయాలు

రేషన్ బియ్యం సేకరణకు కొంత మంది సిండికేట్‌గా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లో దందా నడిపిస్తున్నట్లు సమాచారం. ఈ దందా ఒక చైన్‌సిస్టమ్ మాదిరిగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత బియ్యాన్ని కిలో రూ.10నుంచి రూ.12కు కొనుగోలు చేసి పెద్దఎత్తున నిల్వచేసి రైస్‌మిల్లులకు తరలిస్తున్నారు. రైస్‌మిల్లర్లు ఆ బియ్యాన్ని కిలో రూ.25నుంచి రూ.30వరకు కొనుగోలు చేస్తున్నట్లు పలువురు అంటున్నారు. ఆ బియ్యాన్ని పాలిష్ చేసి మార్కెట్‌లో కిలో రూ.50నుంచి రూ.60వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా పోలీస్, సివిల్ సప్లయి అధికారులు, స్థానిక పోలీశాఖల అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



వాహనంలో లోడ్ చేస్తున్న రేషన్ బియ్యం



పోలీసులు సీజ్ చేసిన వాహనం

నామమాత్రంగా తనిఖీలు?

మూడుచింతలపల్లి మండల వ్యాప్తంగా రేషన్ దందా కొనసాగడానికి ఉమ్మడి శామీర్‌పేట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న స్థానిక ఎస్‌వోటీ ఒకరు ప్రధాన కారణమని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ అధికారి అన్నీ తానై సహకరించడంతో రేషన్ దందాకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని అంటున్నారు. ఇటీవల మూడుచింతలపల్లి మండలంలోని ఓరైస్ మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారన్న సమాచారంతో తనిఖీలకు వెళ్లిన అధికారి చర్యలు తీసుకోకుండా పైఅధికారులకు సమాచారం ఇవ్వకుండా అక్రమార్కులతో చేతులు కలిపినట్లు విశ్వసనీయ సమాచారం. నామమాత్రంగా తనిఖీలు చేపట్టి గోరంత పట్టుకుని కొండంత వదిలిపెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఏడాదిలో ఆరు కేసులే

అక్రమార్కులు ఒక లక్ష్యం పెట్టుకుని 1వ తారీఖు నుంచి 15వ తారీఖు వరకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని వాహనాల్లో తరలిస్తున్నా పోలీసులు మాత్రం సంవత్సరంలో ఆరు కేసులు మాత్రమే నమోదు చేయడం గమనార్హం. గత సంవత్సరం 4వ తేదీ అగస్టు నెలలో శామీర్‌పేట్ వద్ద పోలీసులు 7.5 క్వింటాళ్లు, 6వ తేదీ సెప్టెంబరులో దొంగలమైసమ్మ వద్ద 28 క్వింటాళ్లు, ఇదేనెలలో 8న మూడుచింతలపల్లిలో 26 క్వింటాళ్లు, 11వ తేదీన లక్ష్మాపూర్‌లో 29 క్వింటాళ్లు, నవంబరు 5న అలియాబాద్ వద్ద 19 క్వింటాళ్లు, డిసెంబరు 10న శామీర్‌పేట్ రింగురోడ్డు వద్ద 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

డీలర్లు, అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినా విక్రయించినా సహించేది లేదు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తాం. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎస్‌వోటీ సీఐ

'డబుల్' ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

(5వ పేజీ తరువాయి)

ప్రతీ సబ్జెక్టులో నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలన్నారు. ప్రేరణ శిక్షణ తరగతుల్లో మోటివేటర్స్ సూచించిన మెళకువలను పాటిస్తూ.. అతి సులభతరంగా అర్థం చేసుకొని అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేవిధంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు. పేద కుటుంబంలో జన్మించిన అబ్రహం లింకన్ అమెరికాకు అధ్యక్షులయ్యారని.. అంబేడ్కర్ పేదరికం అనుభవించాడని, సమాజంలో ఎంతో వివక్షతకు గురైనప్పటికీ లక్ష్య సాధన దిశగా పయనిస్తూ రాజ్యాంగాన్ని అందించారని.. ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకునిముందుకు సాగాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు మెటీరియల్ అందించారు. షెడ్యూల్డ్ కుమాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, సహాయ సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరానందం, శుక్రవర్దన్‌రెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30 పాఠశాలలు ఎంపిక

వికారాబాద్ జిల్లాలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ) కింద 30 పాఠశాలలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం 30 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా స్కీమ్ కింద రెండు విడతల్లో కలిపి 30 పాఠశాలలు ఎంపికయ్యాయని.. అందులో 6 ఆదర్శ పాఠశాలలు, 2 కస్తూర్బా, 2 సాంఘిక సంక్షేమ, 2 గురుకుల, 18 ప్రభుత్వ పాఠశాలలున్నాయని తెలిపారు. ఎంపిక కాబడిన ప్రతీ పాఠశాలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. ప్రతీ పాఠశాలలో కనీస అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కనీస అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ పీఎం స్కీం కింద వచ్చిన నిధులను సరిగ్గా వినియోగించుకోవాలని.. ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని తదుపరి జరుగబోయే సమావేశానికి తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో వసతి గృహాలలో చేపట్టిన పనులపై పాఠశాలకు మంజూరైన నిధులను ఏ విధంగా వినియోగించుకోవాలో ప్రతీ అంశాన్ని క్లుప్తంగా వివరించారు. జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పన్ను బకాయి చెల్లించని ఇంటిని సీజ్ చేస్తున్న కమిషనర్

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

కీసర రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి అన్నారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ సిబ్బందితో కలిసి గురువారం పన్నుల వసూలు చేపట్టారు. చంద్రబాబూరావు, చంద్ర శిరీషలు తమకు చెందిన వ్యాపార సముదాయానికి సంబంధించిన పన్నులు చెల్లించడంలేదు. దీంతో ఆ ఇంటిని సీజ్ చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశం, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

పెద్దేముల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని మంబాపూర్ గ్రామంలో ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి, అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మొత్తం 320 మంది వైద్య శిబిరానికి హాజరు కాగా వారిని పరిశీలించి వైద్యులు 55మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింహులు తెలిపారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న లొంక నర్సింహులు

'స్థానిక' సమరానికి సన్నద్ధం

(5వ పేజీ తరువాయి)

తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని గ్రామాలపై నెలకొన్న సందిగ్ధతపై ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకోకుండా ఉంటే ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల కేటాయింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ తదితర ఏర్పాట్లపై అధికారులు దృష్టిసారించారు.

34 గ్రామపంచాయతీలకు ఎలక్షన్స్

జిల్లాలో 34 గ్రామపంచాయతీలు, 19 ఎంపీటీసీ, 3 జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి అధికారులు ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే జాబితాను రూపొందించింది. జిల్లాలో 34 గ్రామపంచాయతీలు, 19 ఎంపీటీసీ, 3 జడ్పీటీసీ స్థానాలను అధికారులు ఖరారు చేశారు. మేడ్చల్, మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాల్లో మాత్రమే గ్రామాలు మిగిలిపోయాయి. ఎంపీపీ ఎన్నికకు ఖచ్చితంగా ఐదుగురు ఎంపీటీసీలు ఉండాలనే నిబంధన ఉండటంతో అందుకు తగ్గట్లుగా అధికారులు నివేదిక తయారు చేశారు. జిల్లా పరిషత్‌కు మాత్రం ఎలాంటి నిబంధన లేకపోవడంతో అవసరమైతే ముగ్గురితోనే జిల్లా పరిషత్‌ను నిర్వహించే అవకాశం ఉంది. 2011 జనాభా ప్రాతిపదికన జిల్లాలోని 34గ్రామాల్లో 69,737 మంది జనాభా ఉండగా, 65,748 మంది ఓటర్లున్నారు.

జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల విలీనం!

జిల్లాలోని 13 మున్సిపాలిటీలను కూడా జీహెచ్‌ఎంసీలో కలిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం పూర్తయిన విషయం విధితమే. జిల్లాలోని 13 మున్సిపాలిటీల్లో మేడ్చల్, ఘట్‌కేసర్ మినహా మిగతా 11 మున్సిపాలిటీలు ఓటర్‌రింగు రోడ్డు లోపల ఉన్నాయి. జీహెచ్‌ఎంసీలో మున్సిపాల్టీలను విలీనం చేయాలంటే పాలకవర్గ తీర్మానం తప్పనిసరి. జీహెచ్‌ఎంసీ పాలకవర్గం ఆమోదం లభించకపోతే... జీహెచ్‌ఎంసీ పాలకవర్గం గడువు మరో ఏడాది పూర్తయిన తరువాత ప్రత్యేకాధికారి ఆమోదంతోనైనా జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే అవకాశం ఉంది. అధికారులు ఇప్పటి నుంచే ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

నేల స్వభావాన్ని బట్టి సాగు చేయాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతులు తప్పని సరిగా నేల స్వభావాన్ని బట్టి పంటలను సాగు చేయాలని ఇక్రిశాట్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజీత్, సీవి రంగనాథ్‌లు అన్నారు. అలియాబాద్‌లో మండల వ్యవసాయ విస్తీరణ అధికారి రవి ఆధ్వర్యంలో గురువారం ఇక్రిశాట్, లారస్ ల్యాబ్ ప్రాజెక్ట్ కింద వ్యవసాయ భూముల సాయిల్ హెల్త్ డిస్ట్రిబ్యూషన్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్ విచ్చేసి వ్యవసాయ భూముల్లో సాయిల్ టెస్టింగ్, నేల ఆరోగ్య స్వభావంపట్ల సాగు చేయాల్సిన పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

సంక్షిప్తంగా..

రాకంచర్ల పెంటన్న సేవలు అభినందనీయం

దోమ: విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్న రాకంచర్ల పెంటన్న సేవలు అభినందనీయమని సర్పంచ్‌ల సంఘం దోమ మండల మాజీ అధ్యక్షుడు రాజరెడ్డి, ఎంఈవో వెంకట్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌జీ గార్డెన్‌లో గురువారం వేయి మందికిపైగా ప్రభుత్వ జిల్లా పరిషత్ విద్యార్థులకు జరిగిన మోటివేషన్ తరగతుల అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ట్రైనర్ సేవక్‌కుమార్ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాండూరు రూరల్: మండలంలోని చెంగోల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వేణుగౌడ్ తల్లి రాజమ్మగౌడ్ మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజమ్మగౌడ్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం వేణుగౌడ్, శేఖర్‌గౌడ్, రాకేష్‌గౌడ్‌తో మాట్లాడి మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మహిళా కన్వీనర్ శకుంతల, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింహులు, వెంకట్‌రెడ్డి, వెంకటేశం, అనంతయ్య నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

బొంరాస్‌పేట్: స్థానిక సంస్థల ఎన్నికలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో వెంకన్‌గౌడ్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దుద్యాల, బొంరాస్‌పేట్ మండలాల పంచాయతీ రాజ్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణతో పాటు నర్సరీల పెంపకంపై శ్రద్ధ వహించాలన్నారు.

శివస్వాముల ప్రత్యేక పూజలు

కొడంగల్: పట్టణంలోని మహాదేవ శివాలయంలో గురువారంకొడంగల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన శివస్వాములు శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. 41 రోజుల పాటు ప్రత్యేక పూజలతో శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకోనున్నట్లు శివస్వాములు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కులకచర్ల: మండలంలోని పీరంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురుకుల ప్రవేశ పరీక్షకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య చేయూతనందించారు. పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు తన వంతుగా ఎఫ్ఏ వెంకటయ్య స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ఎఫ్ హెచ్ఎం అలవేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ఉండాలి

కులకచర్ల: గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కులకచర్ల సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. కులకచర్లలో గురువారం జీవమిత్ర ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధించినా ఇంకా వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడటం సరికాదన్నారు. జీవమిత్ర ఆర్గనైజేషన్ నిర్వాహకులు సాయిభరత్, ఉత్తమ్‌కుమార్‌లు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, పాంబండ ఆలయ చైర్మన్ మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై సోషల్ మిడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పోచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొందరు వ్యక్తులు పనిగట్టుకొని కొందరు 'ఎక్స్' వేదికగా ఇష్టానుసారంగా పోస్టులు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



కూరగాయలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్

కొడంగల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు, బియ్యం, వంట సామగ్రిని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.

యాదవ సంఘం గ్రామ కమిటీ

దుద్యాల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అల్లికాన్‌పల్లిలో గురువారం యాదవ సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శేఖరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అనంతయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా బసప్పయాదవ్, మల్లయ్య యాదవ్, కోశాధికారిగా రాములు యాదవ్, కార్యదర్శులుగా మహేశ్‌యాదవ్, అంజిలయ్యయాదవ్, బాలప్ప యాదవ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

మోమిన్‌పేట్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15న జరిగే సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని మోమిన్‌పేట్ మండల గోర్ సేనా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ గోర్ బంజరాలు తెలంగాణ రాష్ట్రంలో 45 లక్షలు ఉన్నారని తెలిపారు. తమ విజ్ఞప్తిని మన్నించి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) సంపన్‌బోల్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బుద్ది శ్రీనివాస్ ఇటీవల జిల్లా రూరల్ నూతన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం కీసర మండలానికి చెందిన బీజేపీ నాయకుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు శామీర్‌పేట మండలం తూంకుంటకు విచ్చేసి పార్టీ కార్యాలయంలో బుద్ది శ్రీనివాస్‌ను సన్మానించారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఓభవనంలో వ్యక్తి మృతదేహం కనబడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరపగా మృతుడు పట్టణంలోని అత్వేల్లికి చెందిన దవూద్(22)గా గుర్తించారు. వారం రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిన దవూద్ తిరిగి రాలేదని అతని కుంటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం గాంధీ మార్చురీకి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.,

కల్లు దుకాణంలో మహిళ..

యాలాల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో కల్లు దుకాణంలో ఓమహిళ మృతిచెందింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని హాజీపూర్‌లో పార్వతమ్మ గౌడ్ కల్లు దుకాణాన్ని నిర్వహిస్తోంది. అదే గ్రామానికి చెందిన సంగెం నాగమ్మ(58) కల్లుతాగేందుకు అక్కడికి వెళ్లింది. కొద్దిసేపటి తర్వాత నాగమ్మ అకస్మాత్తుగా కిందపడి మృతిచెందింది. కాగా మృతురాలు నాగమ్మ కుటుంబ సభ్యులు కల్లు తాగినందువల్లే ఆమె అక్కడికక్కడే పడి మృతి చెందిందని ఆరోపించారు. ఇదే విషయమై నిర్వాహకురాలు పార్వతమ్మ, ఆమె కుమారుడు వివేక్‌గౌడ్‌ను అడుగగా, నాగమ్మ తమ దుకాణానికి వచ్చింది వాస్తవమేనని, అయితే ఆమె కల్లు తాగలేదని చెప్పుకొచ్చారు. కుటుంబసభ్యులు, గ్రామస్తులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాత్రం నాగమ్మ కల్లు తాగడం వల్లే మృతిచెందిందని ఆరోపిస్తున్నారు. అయితే నాగమ్మ కల్లు తాగిందా? లేదా అనే విషయాన్ని ఎవరూ కచ్చితంగా ధ్రువీకరించలేదు.

వాహనం ఢీకొని వ్యక్తి..

మూడుచింతలపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లికి చెందిన బత్తుల పెంటయ్య రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బిట్స్ జంక్షన్ నుంచి కీసర వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో పెంటయ్య తల, కాలికి బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం అల్వాల్‌లోని జీఎన్ఆర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వివాహ వేడుకకు వచ్చి ఓ యువకుడు చెరువులో గల్లంతు కాగా, ఆ వ్యక్తి మృతదేహం ఎట్టకేలకు లభ్యమైంది. వివరాల్లోకి వెళితే దుద్యాల మండలం కుదురుమళ్ల గ్రామానికి చెందిన రాజు(24) ఆరు నెలల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. ఈనెల 7వ తేదీన గ్రామంలో బంధువుల ఇంట్లో వివాహ వేడుకకు స్నేహితుడు ప్రసాద్‌తో కలిసి బైక్‌పై ఈ నెల4న కుదురుమళ్లకు వస్తున్నాడు. ఈ క్రమంలో బొంరాస్‌పేట్ పెద్ద చెరువు దగ్గర స్నానం కోసం ప్రసాద్‌ను కట్టపై కూర్చోబెట్టి నీళ్లలో దిగాడు. లోతు తెలియకపోవడంతో నీటిలో గల్లంతై రెండు రోజులుగా ఆచూకీ లభించలేదు. విషయం తెలుసుకున్న ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ పోలీస్ సిబ్బందితో కలిసి కోట్‌పల్లి నుంచి ఆరుగురు గజ ఈతగాళ్ల సాయంతో చెరువులో గాలింపు చేపట్టారు. బుధవారం ఎట్టకేలకు రాజు మృతదేహం చెరువులో లభించడంతో పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి



పరిగిలోని పాఠశాలలో సభ్యత్వం చేయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పరిగి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సి.అనిల్ అన్నారు. పరిగిలోని పలు విద్యాసంస్థల్లో గురువారం పర్యటించి ఎస్ఎఫ్ఐలో సభ్యత్వాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను కార్పొరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేసేవిధంగా కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించిందన్నారు. విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటరమణ, బి.నరేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుల ఆమోదం చరిత్రాత్మకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు శాసన సభలో అమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఘట్‌కేసర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అంజిరెడ్డి, ఆంజనేయులు. ముత్యాలు, రాధాకృష్ణ, మాధవరెడ్డి, జంగయ్య, నాగరాజు, మల్లేష్, రవీందర్ పాల్గొన్నారు.

శామీర్‌పేట: రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా ఎస్సీల అభివృద్ధికి చేయూతనందిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్ అన్నారు. అలియాబాద్ చౌరస్తాలో గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలుయాదవ్ పాల్గొన్నారు.

దోమ: ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో మాదిగల ఆకాంక్షను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బందెయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు మండలం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

బీసీ సంఘం పెద్దేముల్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా శివలీల

పెద్దేముల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బీసీ సంఘం పెద్దేముల్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా రుక్మాపూర్ మాజీ సర్పంచ్ కురువ శివలీల నియమితులయ్యారు. ఆమెకు సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజ్‌కుమార్, రాష్ట్ర సంఘం కార్యదర్శి సయ్యద్ సుకుర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ వైస్ ఎంపీపీ ఎం.మధులత గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనిత, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, శ్రావణ్ కుమార్, వీరమణి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.